రిజిష్టరు నెం. యం. 3289 — విడిప్రతికఅణా — రిజిష్టరు యర్.

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ — ఫిబ్రవరి ౨౫ వ తేది ౧౯౩౭ గురువారము — అర్ధసం॥ చందా ౩

సంపుటము ౧౧ — త్రూపుబజారు, హైద్రాబాదు - దక్కన్. — సంచిక ౭౮

శా. శ. ౧౮౫౮ = శ్రీధాతసం॥ మాఘ శు॥ ౧౫ గురువారము = ౨౫ వ ఫర్వర్ది ౧౩౪౬ ఫ.

గ్రంథాలయములకు కొన్ని సూచనలు

బి. శ్రీనివాసరావు బి. ఏ.

(మక్తేదారు)

[అసఫ్జాహియ మహాంధ్ర గ్రంథాలయ ద్వాదశవార్షికోత్సవసందర్భమున అధ్యక్షత వహించిన శ్రీయుత భాగాయతి శ్రీనివాసరావు బి.ఏ. గారు తమ అధ్యక్షోపన్యాసములో వివరించిన, గ్రంథాలయములకు ముఖ్యమైన సూచనల నిట ప్రచురించుచున్నాము.]

నేడు జరుపబడుచున్న గ్రంథాలయ వార్షికోత్సవమువంటి ముఖ్యమైన సభకు నన్ను అధ్యక్షునిగా ఆహ్వానించినందుకు మీకు మీ కందరకు నేను కృతజ్ఞతను దెలుపవలసియున్నది.

నేటి వార్షికోత్సవ సభకు ఒక విధమైన ప్రత్యేకత్వము సిద్ధించినది, ప్రాముఖ్యతయును ఘటించినది. ప్రజారంజకులును, పోషకులును, విద్యాప్రియులును నగు మహాప్రభువారి వహించిన మన ప్రభువరేణ్యుల రజతోత్సవము మన రాష్ట్రమందన్ని చోట్ల జరుగుచున్న పవిత్రమైన సందర్భమున మన మీ గ్రంథాలయవార్షికోత్సవమును జరుపుచున్నాము. ఇదియొక యపూర్వమైన సంఘటనము.

గ్రంథాలయోద్దేశ్యములను, కార్యనిర్వహణ పద్ధతులను కొన్నింటిని వివరించెదను. ఈ సరస్వతీనిలయములందు గ్రంథములను సేకరించి పఠనాసక్తులను కలిగించుటయే ప్రధానోద్దేశ్యము. ఈ గ్రంథాలయస్థాపకులు శీఘ్రముగను శ్రద్ధ వహించుచుండుట వలన తమ ధ్యేయము కాలానుగుణ్యముగ ప్రజల కవసరమైన విజ్ఞానమును వ్యాపింపజేయుటకు కృషి సలుపుట ఇట్టి ప్రజాహిత సంస్థల ఆదర్శమై యుండవలెను. గ్రామములలోని ప్రజలకుగూడ ఇక్కడ మన ఇతర దేశములు, పట్టణములు, రాష్ట్రాంతరములు మున్నగు చోట్ల నివసించు జనుల స్థితిగతులను దెలిసికొనుట అవసరమయియున్నది. ఇంతేగాక ఆరోగ్యమును గాపాడుకొనుటకు నిత్యము అవసరమైనవిషయములనుగూడా తెలిసియుండవలెను. మానవుడు సాంఘిక జీవనమును ప్రేమించు వాడైయున్నాడు. ఇతర దేశములయొక్కయు జాతులయొక్కయు పరిస్థితులు, ఆటపాటలు, ఆచారములు, నాగరికత మున్నగు విషయములనుగురించి విజ్ఞానమును సంపాదించుట యందు ఆసక్తి గలిగియుండవలెను. ఈ విజ్ఞాన సంపాదన సంగ్రహమునకు గ్రంథాలయములు కొంతవరకు సాధనములుగ నుపకరించగలవు.

గ్రంథాలయస్థాపనసమయమున దృష్టిపథమునందుంచవలసిన విషయము దాని స్థానము. ఎచ్చట జనులు సులభముగ సమావేశమగుటకు వీలుండునో ఆలోచించవలెను. ఒక హోటలు (భోజనగృహము) యజమానుడు ప్రభుత్వ కార్యాలయములు, రైలుస్టేషను, ధర్మశాల మొదలగు వానికి సామీప్యమునుగుర్తించి ఎక్కువ లాభప్రదమైన వ్యాపారమునకై హోటలునుస్థాపించుటకెట్లు ప్రయత్నించునో అట్లే గ్రంథాలయస్థాపనవిషయమున స్థాపకులు కేంద్రస్థానమును నిర్ణయించుటలో అందరికి అనుకూలముండునట్లు యోచించవలెను. గ్రామమధ్యమున నీ యాలయముండు టెక్కువ ప్రయోజనకారిగ నుండునని నా యభిప్రాయము. ఆ గ్రామమునకు వచ్చు ఇతర గ్రామస్థులకుగూడా నిట్టిసలహావలన లాభము కలుగును. ఏలనగా, వీరు సామానులు కొనుటకు వచ్చినచో గ్రంథాలయమున్న విషయము కూడా తెలియజాలకుందురు. తెలిసినను ప్రత్యేకముగ నచ్చటికి వెళ్లుట శ్రమగా నుండవచ్చును. గ్రంథాలయములవలన లాభమును పొందుట సులభముగానుండును. గ్రామములలో సాయంకాలమున గ్రా

మస్థులందరొకచోట సాధారణముగా సమావేశమగుచుందురు. వీరి నందరను గ్రంథాలయము వైపు ఆకర్షించుట అత్యవసరము. స్థలనిర్ణయమున నీ విషయములను దృష్టియందుంచుట అవసరము.

గ్రంథాలయమును తెరచియుంచు కాలమును గురించి ఆలోచించినచో ఉదయమునుండి సాయంత్రమువరకు వీలుకలిగించుట మంచిదని తోచును. కాని ఆర్థిక సౌకర్యము లేనిచో ఇట్టి ఏర్పాటునకు అవసరమైన వ్యయమును భరించజాలని స్థితియందు గ్రామస్థులు వీలునుబట్టి సమయమేర్పాటు చేయవలసియుండును. ఇట్టి చిన్న పల్లెగ్రామములందు జనులు వ్యవసాయపరులు. యందు పొలములలో పగలంతయు నుండెదరు. కనుక దినమంతయు గ్రంథాలయమును తెరచియుంచుట ఎక్కువ లాభదాయకముగ నుండజాలదు. సాయంసమయమున గ్రామస్థులు తమ పనులను దీర్చుకొని ఇండ్లకుజేరుదురు. ఇట్టి సమయమున ముఖ్యముగా రాత్రివరకు పెద్దవారికొరకు తెరచియుంచుటయు వీలుగానున్నచో పగలు కొంతకాలము పిల్లలకొరకు సౌకర్యమేర్పరచుటయు లాభప్రదముగానుండును. పాఠశాలలందలి ఉపాధ్యాయులు వంతుల ప్రకారము తమ పిల్లలను గ్రంథాలయమునకు దీసికొనివచ్చి అచ్చట కొంతకాలము గడుపుట కేర్పాటు చేయుట మంచిపద్ధతి. చిన్ననాటినుండియే గ్రంథాలయములవలన లాభమును బడయుట కలవాటుపడుటయేగాక ఇప్పటి పిల్లలే మున్ముందు తమ జీవితకాలమున ఇట్టి ప్రజాహితసంస్థల కార్యనిర్వాహణభారమును వహించుటకు యోగ్యులగుదురు. కనుక పాఠశాలవిద్యార్థులకు గ్రంథాలయములవలన కలిగిన సౌకర్యముల నొసగుటకు కృషి చేయవలసినదని కోరుచున్నాను. విద్యార్థులందు ఇట్టి సంస్థలయెడ ప్రేమభావమును కలిగించుట వలన వారిపైననే భవిష్యదభివృద్ధి యంతయు ఆధారపడియున్నదని వేరుగ వచింపవలసిన యవసరము లేదు.

విద్యావంతులైయుండి ఇతరుల జ్ఞానోపార్జనను ప్రేమించువారే కార్యనిర్వాహణమునకు జూడవలెను. చదువుకొనుటకు గ్రంథాలయమునకు వచ్చువారిని ప్రోత్సహించుట విధికృత్యము. ప్రేక్షకులయెడ సానుభూతి గలిగియుండి వారిని గ్రంథపఠనాసక్తులుగ జేయు భారమును వహించదగినవారినే గ్రంథపాలకులుగా నుంచవలెను. పాఠకులకు సాధ్యమయినంత సౌకర్యముల నేర్పరచి ఆకర్షణీయముగ చేయవలయును. గ్రంథాలయ ప్రాముఖ్యత హెచ్చుటకును, ఉద్యమమును జయప్రదముగా కొనసాగించుటకును గ్రంథపాలకుని నడవడియే ముఖ్యసూత్రమయియుండును. ఒకవర్తకుడు వ్యాపారాభివృద్ధికై దుకాణమునకు వచ్చువారియెడ నెట్లు ఓపికతో, వినయముతో ప్రవర్తించునో, కార్యబాహుళ్యతత్పరుడైయున్నను వారియెడ నెన్నడు విసుగుజెందియుండడో నట్లే గ్రంథపాలకుడు పాఠకులయెడ నోపికతో వారికాకర్షించుచుండవలెను.

పాఠకులుగూడ తమవిధులను, బాధ్యతలను గుర్తించిననేగాని గ్రంథాలయపాలన సక్రమముగా నెరవేరజాలదు. గ్రంథపాలకునిపైననే భారమంతయునిడి కార్యనిర్వాహణమునందుతో ద్రుపనిచో కృషి ఫలవంతముగా నేరదు. గ్రంథాలయము సర్వజనోపయోగమునకై ఏర్పడిన సంస్థ, ఒక వ్యక్తికొరకు గాదు. ఒక్కొక్క గ్రంథముయొక్క ప్రతులు ఒక్కటికంటె నెక్కువ గ్రంథాలయమున నుంచుటకు వీలుండదు కనుక నిర్ణీతకాలమున పుస్తకమునుజదివి ఇతరులకుగూడ నవకాశమును గలిగించవలెను. గ్రంథాలయమున నిశ్శబ్దముగా జదువవలెను. ఇతరులకు ఆటంకము కలిగించగూడదు. పెక్కుండ్రు ఒకేసమయమున సమావేశమై జదువుకొనుట కేర్పడిన స్థలముగనుక ఎవ్వరైనను నిశ్శబ్దముగానుండవలెనని కోరుట స్వాభావికము. ఏగమనించదగినది. ఇంతేగాక ఇచ్చట సమావేశమైన పెద్దమనుష్యులవల్లగాని, ఆల్లరి చేయువారివల్లగాని తగవులాడిగాని ఇతర పాఠకులకు ఇబ్బందికలిగించుట సమంజసముకాదు. నేరదు. వానిని గ్రంథాలయమునందుంచుట అవసరమైయున్నది. వీనిని పలుమార్లు ఉపయోగించుటయు

జరుపుట కనుకూలముగనుండునట్లు చేయవలెను. ఇండ్లకిచ్చు గ్రంథములనుగురించి ఏర్పాటు చేయబడిన నియమావళి బద్ధులైయుండు టెంతేని అవసరము. పాఠకులు ఈ విషయమున కార్యనిర్వాహకులకు సహాకారులైయుండవలెను. కొందరు ఇండ్లకు పుస్తకములను దీసికొనిపోయి తిరిగి సకాలమున వాపసు చేయకపోవుచుండుటను. ఈ యలవాటు మానవలెను. వానిని కార్యకర్తలు మందలించిన కోపము జెందుదురు. అవమానించబడినట్లు తలచెదరు. గ్రంథాలయ నియమములు సరియైనవికావని భావింతురు. బాధ్యతనుత్తరువులగని ఈపద్ధతి సరియైనదికాదు. గ్రంథాలయ కర్తవ్యాంశములను ఇట్టివారెన్నటికిని గ్రహించజాలరు.

వార్తాపత్రికలను గ్రంథాలయపు ఆవరణము వదలి ఇతరస్థలములలో నుంచుకొనుటకు వీలులేదు. ఇండ్లకు దీసికొనిపోవు అలవాటును మానవలెను. వార్తాపత్రికలను జదువుటకు గ్రంథాలయమునకు వచ్చువారు అవసరముదీరినవెంటనే ఇండ్లకు వచ్చివేయకూడదు. గ్రంథాలయపాలనమున చిన్న పెద్ద భేదముగాని ధనవంతులు బీదవారనిగాని ఎంచగూడదు. ప్రత్యేకముగ వ్యక్తినిష్ఠకు కార్యములనేర్పరచుట భావ్యముగాదు. నియమబద్ధులైయుండుట అందరికిని విధియై యుండవలెను.

గ్రామములకుసంబంధించిన మరియొక ముఖ్యమైన విషయమునుగురించి చర్చించుట కనుజ్ఞను వేడుచున్నాను.

హిందూదేశము వ్యవసాయప్రధానమైనదని యందరొప్పుకొనినదే. ఇచ్చట పట్టణముల సంఖ్యకంటె ఎన్నియోరెట్లు అధికముగ గ్రామముల సంఖ్యగలదు. నిజముగా పట్టణముల నివసించువారిని తీసివేసిన పట్టణములసంఖ్య అరుదే. నేడు మన భారతీయులలో అత్యధికసంఖ్యాకులకు ప్రధానవృత్తియైయున్నది. లిన్‌లిత్గోమహాశయుల అభిప్రాయానుసారము భారతభూమియొక్క అభివృద్ధి వ్యవసాయముపైననే ఆధారపడియున్నది. ఇప్పటివరకు పరస్పరసమ్మేళనము, అన్యోన్య సంబంధము ఎక్కువగా జరుగుటకు వీలగుటలేదు. తనకవసరమయిన వస్తుసముదాయ సంపాదనోత్పత్తి ప్రయత్నము గ్రామీణుడు స్వయముగా చేయుట తనలక్ష్యముగానుంచుకొనుట సంభవించినది. కొనికాలము మార్పుజెందుచున్నకొలది ఈలక్ష్యము నెరవేరుటకు సాధ్యము కాని పని. ప్రపంచాభివృద్ధితోపాటు మన పరస్పర సహాకారావసరము గోచరమగుచున్నది. ఇతర దేశములతోను పట్టణములతోను మనసంబంధ మెక్కువగుచున్నది. ఇప్పుడు వాహనసౌకర్యములు దినదినము హెచ్చుచున్నవి. పూర్వకాలపు గ్రామాంతరాళ వర్తక వ్యాపారము సాగిపోవుచున్నది. దేశకాలపాత్రముల ననుసరించి మనము నూతనపద్ధతులనవలంబించుటకు ప్రయత్నించవలసిన వారమయియున్నాము. ప్రాచీనపద్ధతులు మనము బాగా ఎక్కువ లాభప్రదమైనవి

[illegible]

సాంక్రామిక వ్యాధులు

డాక్టరు. పి. బి. ఆచార్య. ఎ. ఐ. పి. వి.

నిజాంరాష్ట్ర
విధా
నాడు

వ్యాస

రాజా బహదర్ జి. కృ

—ప్రాకుమనువు నిజాం ప్రభువుల కొంప ప్రయోగౌరవము లభించియుండెను. అప్పుడు నే ను వారి యెడ విశ్వాసమును పొందగల అదృష్టము కలిగెను. వారియందు గొప్పదిగ నాకు కనిపించినగుణమేమనగా, వారలకు రాజకీయ వివేకము విశుద్ధమైనది. అదియొక అంతర్వాహిని యైయుండును. తమ ప్రభుత్వముయొక్క పరిపాలనమందు తప్పులు జరుగుచున్నవని వారలు గ్రహించిన వెంటనే, వాటి కారణమును వారలు అంతర్దృష్టితో చేకొనగొని, అపరిపాలనావిధానమును, వ్యక్తులతో గాని సంస్థలతో గాని నిమిత్తము లేకుండ, సమూలముగ తుడమట్టించుటకు ఎంతమాత్రము వెనుదీయుట లేదు. ఆట్టివిషయములలో నొకటి ౧౯౧౯లో కలిగెను. అప్పుడు పూర్వపు నిజాం గారు సర్ సాలార్ జంగ్ గారు మొదటినుంచియు ఉంటుండిన నిరంకుశపరిపాలనావిధానమును శాసనబద్ధ రాజపరిపాలనాపద్ధతిగా (Constitutional monarchy) మార్పు చేసినమంచిపనినంతయు, సాలార్ జంగుగారి తర్వాతవచ్చినవారలు మొదటికొద్దిమంది పలుకుబడిగలవారల నిరంకుశ పరిపాలనగను [Oligarchy], కుదకు శిక్ష లైన నిరంకుశపరిపాలనముగను [Undiluted autocracy] మార్చివేసిరి. [క్రిందికి...] ...ప్రభువుగారు ఉపయోగించినదే] ఆ గ్రామేవారు అప్పుడుండిన విధానమును సంపూర్ణముగ తీసివేసి, "తమ ప్రియమైన ప్రజలకు శాంతిని, సంతృప్తిని, ఆనందమును కలిగించు" మంచిపరిపాలనా విధానమును ఏర్పరచుటకు పూనుకొనిరి. "ఏ పరిపాలన ఎటువంటిదైనది గానివలన ప్రజలకు శాంతియు, సంపదయు, రాష్ట్రముయొక్క క్షేమమునకు అభ్యుదయము లేమియు లేకుండుటయు ఎంతవరకు సిద్ధించినది అనుదానినిబట్టి నిర్ణయించవలసినదే" యని ప్రభువుగారు ప్రకటించి, పైయాశయముతో నిబంధనలు ఏర్పరచి, ప్రత్యేకముగ వాటిని గూర్చి ఆలోచించుటకై నియోగించబడిన శాసనసభకు [Legislative Council] నివేదించవలసినదని ఆజ్ఞాపించిరి.

బాబేహుకూమత్ నిర్మాణము

...సర్ సలతివారి అంత్యకాలమువరకును, ఇప్పటినిజాంగారు, ప్రధానమంత్రి పదవియును లేకనే రాష్ట్రపరిపాలనా భారమంతయు స్వయముగ వహించుచుండినంతకాలమును, ఆనేకరకములుగ పనిచేసిరి. అట్లు స్వంతముగ పరిపాలనా కార్యములను చూచుకొనుచుండినకాలములో మ. ఘ. వ. ప్రభువుగారు పరిపాలనా సంబంధమగు ప్రతివిషయమును తెలిసికొనుట కవకాశము కలిగెను. అప్పుడు నిజాంగారు అపరిపాలనావిధానము ఇకనుండినిష్ప్రయోజనమనియు, కాలము మారుటనుబట్టియు, క్రొత్తగ ఉదయించిన పరిస్థితులను బట్టియు, "తమ ప్రజల జీవనము ఆనందకరమును సుఖకరముగను గడుపునట్లు చేయుటకును, చీటికిమాటికి వచ్చుకరువుల వల్ల కలుగుకష్టనష్టములను శాశ్వతముగ తప్పించుటకు సాధ్యమైన సంరక్షణమునంతయు ఒసగుటకును" క్రొత్త పరిపాలనావిధానము అవసరమనియు నిర్ధారణచేసికొనిరి. ఇట్లు నిర్ధారణచేసికొనినవెంటనే, ప్రభువుగారు "మంచిపరిపాలనము జరుగుటకు అవసరములైన వాటికి భంగము లేని విధముల పరిపాలనాధికారములో కొంత తమ ప్రజలకు సంక్రమింప జేయవలెననియు," "ఆందరి సుఖమును, సంపదను వృద్ధి చేయుటయందు అధికారులును, అనధికారులును కలిసి సోదరులవలె పనిచేయుటకు ఎక్కువ అవకాశములను కల్పింపవలెననియు" తమకుగల అభిలాషను సంపూర్ణముగ సాధించుటకు అన్నిటికంటె ఉత్తమమైనదని పరిపాలనావిధానము వ్యక్తులకంటె ఎక్కువగ సంస్థలను నియమించుటయే యని తలచి సంస్థలనే ఎక్కువగ ఏర్పాటు చేయుటకు నిర్ణయించుకొనిరి. దీని ఫలితముగ పూర్వపుదివాను పరిపాలనపద్ధతిని తీసివేసి సర్ అలీ ఇమాంగారి అధ్యక్షతతో బాబేహుకూమతు నేర్పాటుచేసిరి. ఆ పరిపాలనలో అంతె ప్రారంభదశలోనే నిజాంగారి ఈ మహోదారమైన వివేకదృష్టిని మెచ్చుకొనగలుగుటకు ఆ భావములను వెల్లడించు ఫర్మానునుపూర్తిగా చదువవలెను. ఈ మహోదారములైన భావములును ఆశయములును వారి ప్రభుత్వముచే ఎంతవరకు ఆచరణలో సాధించబడినవో చెప్పుట ఈ వ్యాసముయొక్క ఉద్దేశ్యములో చేరదు. కాని, మనకు తెలిసినంతవరకు ప్రతిసంవత్సరమును మ. ఘ. వ. ప్రభువుగారు ... ... ఆ ఒత్తిడి చెప్పినట్లు అనేకములైన వారి ఫర్మానుల వల్ల నిస్సంశయముగ తెలియగలదు.

గుండ్రబల్లసభ (Round table conference) జరుపువిషయమై ఆలోచనలు జరగుచుండినప్పుడుకూడ, నిజాంగారి అద్వితీయ రాజకీయవివేకము పొడసూపుచునుండెను. భారతదేశముయొక్క భవిష్యత్తును ప్రతిష్ఠించడియాయు, సంస్థానములును కలిసిపని చేయవలసియుండుననియు, ఆ ఏకోద్దేశ్యమును సాధించుటకు వాటిసమాఖ్యము (Federation) ఒకటే మార్గమనియు గ్రహించునట్లుచేసెను. ఇట్లు గ్రహించి వారు గుండ్రబల్లసభకుపోవు తమసంస్థాన ప్రతినిధులకు ఇచ్చిన ఆజ్ఞలు విజయముగా గొప్ప రాజకీయవివేకముగలవారి సంప్రదాయములకు తగినవి. లోపలి వివరములనుగూర్చి పరస్పరము చర్చించి తేల్చుకొనవలసిన అవసరమేమైన యుండుగాక — ఇండియా ప్రభుత్వము వారును మొత్తముమీద ఈ అనసరముగలదని పలుమారులు అంగీకరించియేయున్నారు — మ. ఘ. వ. ప్రభువుగారు అఖిలభారతసమాఖ్యము (All- India Federation) యొక్క మూలోద్దేశ్యమునంగీకరించుటకు ఎంతమాత్రము సంకోచపడలేదు.

ప్రభువు ... అక్రమాయము నే సుళువుగ ...౫ ఏండ్ల పరిపాలనకాలన్ని ఇక్కడికొన్ని ఉదాహరణకు ప్రతికూలములైన తీవ్రముగ విమర్శించవచ్చును ... ప్రతిరోజు చేయవచ్చిన పొరపాటులే గాని ... వియొక్క తప్పు గాదు.

రాష్ట్రపాలనకై ... చుటకు తర్వాత ముఖ్యమైనది... "ఈ గొప్ప రాజనీ... సాలార్ జంగ్] ప్రత్యే... ములలో ముఖ్యమైనలో ప...

వరంగల్లు

(విలేఖరి)

వరంగల్లు, ౧౮—౫—౧౩౩౬ ఫః—

౧౮ ఫర్వర్దిమాహ సాయంకాలము ౫ గంటలకు మహాభూవతరించిన నిజాం ప్రభువుగారి యందుగల భక్తిని చెల్లుటకై యొకసభ బాలసరస్వతీసంఘమువారిచే యేర్పాటు చేయబడెను. శ్రీ తుమ్మలపల్లి నాగలింగశాస్త్రిగారు రాజభక్తి నిగూర్చియు, వారి ప్రజల సౌభాగ్యమును గూర్చియు [illegible] సుమధురముగ నుపన్యసించిరి. శ్రీరా [illegible] మాళీగారిచే [illegible] గారి వంశవృత్తాంతము చదువబడెను.

మొగిలిగిద్ద

[విలేఖరి]

మొగిలిగిద్ద, ౧౮—౫—౪ ఫః—

దయామయులును మహాభువతవరించినమన నిజాం ప్రభువుగారి జన్మోత్సవమును మహోత్సవముగా జరుపుటకు కార్యక్రమము ఏర్పాటు గావింపబడి [illegible] చే పంపబడియుండుటచే ఇచ్చట [illegible] సన్నాహములు ప్రారంభమైనవి.

[illegible] కార్యక్రమము [illegible] యల్ [illegible] [illegible] ప్రా [illegible] యుండెను. ఉపా ధ్యాయులును, [illegible] తో [illegible] [illegible] విద్యార్థులచే [illegible] లను [illegible] టింపబడి [illegible] క్రమముగా నిలిపి. ప్రధానోపాధ్యాయులచే రాష్ట్రీయపతాక మెత్తించి బాలకులచే గీతము పాడించిరి.

రెండవదినము ఉదయమున బాలురు ప్రభువుగారికిలన మనకుగలిగిన సౌఖ్యములనుగూర్చి ఉపన్యసించిరి. ఉపన్యాసానంతరము మిఠాయి పంచబడెను. రాత్రి [illegible] గంటలనుండి [illegible] ప్రాంగణములో అగ్నిసభ జరుగునని తెలియుటచే జనులు ౭ గంటలనుండియే వటగుమిగూడి స్థలమును [illegible] మించుకొనుచుండిరి. ౬౦౦ లకన్న సెక్కువ జనులు నటచేరియుండిరి. వేళకుసరిగా ప్రార్థనతో కార్యక్రమము ఆరంభమాయెను. ఒకకుర్చీపై నాట్యకులిరను [illegible] ట్టుండబెట్టి [illegible] లుబండి. విచిత్రమగు టెక్కులు, అతుదారకవి, కావింపబడెను. ప్రజానీయు సమూహమును కడుపుబ్బనవ్వించుటయే గాక, [illegible] చుండెను. ఇంతటితో ప్రోగ్రాం పూర్తియాయెను.

నాలుగవదినము సాయంత్రము శ్రీ ప్రభువుగారికి పంచరత్నములు సమర్పించేసిరి. తరువాత ప్రభువుగారి దీర్ఘాయుష్యును కోరుచు, ఐశ్వర్యము కోరను, సౌఖ్యముకోరు ప్రార్థనసలిపినపిదప సభముగిసెను.

రాచాల

(విలేఖరి)

రాచాల, ౧౫-౫-౪౬

మన నైజాం ప్రభువరేణ్యుల సిల్వరుజూబ్లీకి రక్షీ ఒక బహిరంగసభ జిల్లా మహబూబునగరంలో చేరిన రాచాల లోకల్ ఫండు పాఠశాలలో మంగళవారము నాడు పెద్దా వేళ మధ్యాహ్నం. ఆనాటిసాయంత్రము బాలుసుభుం టలకు పాఠశాలవిద్యార్థులు ఎట్టిదే ఘంటాలతో నిజాం ప్రభువరేణ్యుని ప్రార్థన సలుపుచు ఊరేగింపుజరిపిరి. గ్రామప్రముఖులు ప్రభుత్వోద్యోగులు జూబిలీవిషయమై ఉపన్యాసములు యిచ్చిరి.

పీలుఖాన

(హైదరాబాదు)

[విలేఖరి]

శ్రీ ఆంధ్రసేవాశోభాశాల, పీలుఖానా, బ్రాహ్మణవిధి, హైదరాబాదు (ద) వారిపత్రము న ౧౩౪౬ ఫసలీఫర్వర్ది ౧౯వ తేదీ సాయంత్రము ౯ గంటలకు మ.ఘ.వ నిజాం ప్రభువుగారి రజతోత్సవమును జరుపుచుటకై మ ఘ.వ నిజాం ప్రభువుగారి ఛాయాచిత్రమును పుష్పమాలలచే నలంకరించి మంగళపాటలు గావించి ప్రభువుగారికి ఆయురారోగ్యైశ్వర్యములు కలిగి, సంతతం నిజప్రజానురక్తులై, అవిచ్ఛిన్న రాజ్యపరిపాలనము నను గ్రహించువట్లు ఉపాధ్యాయులు, బాలురు, బాలికలునుగుమిగూడి భగవంతుని ప్రార్థించి పిలిచవారియొన వారికిగలదానిని పెద్దలనుగవెల్లడించిరి. పిదప ఉత్సాహపూరితులకు విద్యార్థుల కెల్లరకు మిఠాయి పంచిపెట్టిరి.

ఇబ్రాహింపట్నము

[విలేఖరి]

నింగళిపేట ౧౭-౫-౪౬

౧౭ తేది సాయంత్రము ౬ గంటలకు సర్వమతస్థులు తమతమ సేవాలయములలో మహమ్మదీయులు మసీదులలో శ్రీశ్రీశ్రీ ప్రభువు వారి ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధి నిగురించి ప్రార్థనలు చేసిరి. విద్యార్థుల క్రీడామైదానములో స్థానికపోలీసువారు, బాలభటసంఘమువారు శ్రీవారిపట్టాభిషేకమునకు నందినోత్సవము గావించిరి. పైసంగతులపనిలో ఉద్యోగస్థులు మిక్కిలి ఉత్సాహమునకు మొదలుగాగల సంగతులు స్వరాష్ట్రీయోద్యోగులు, మ.రా. రాఘవేంద్రరావు బి. ఏ., ఎల్ ఎల్. బి. మున్సబు, మౌల్వీ మహమ్మదుల్లాబేగ్ సాహెబు బి. ఏ. తహసీలుదారు మొదలగుయావన్మంది ఉద్యోగస్థులు, వకీళ్లు, తదితర గ్రామస్థులు మొదలగువారు గుమికూడియుండిరి. ఉదయం ౯ గంటలకు మౌల్వీ మహమ్మదుఖాసిం కంట్రాక్టరుగారిచే రజతోత్సవజ్ఞాపకచిహ్నముగ కట్టించబడిన ముసాఫరుఖాని [ధర్మశాల] లో శ్రీనైజాం ప్రభువుగారి పటమును స్థాపించి ప్రారంభోత్సవము జరిపిరి మధ్యాహ్నము ౧౦ ౧౨ లకు పౌలియకీలంపెనీవారు దాదాపు వేయుమందిబీదలకు అన్నదానమొనర్చిరి.

సాయంకాలము ౧౦ ౫ లకు పౌలియకీలంపెనీవారు శ్రీప్రభువువారి జూబిలీ జ్ఞాపకార్థముగ నూతనముగ నిర్మింపబడిన బాలురక్రీడారంగము మిస్టర్ మార్గర్ దొరసానిగారిచే ప్రారంభోత్సవము జరుపబడెను. శ్రీవారిపతాకధ్వజము నిర్మింపబడినది. శ్రీప్రభువుగారిపటము స్థాపించబడెను.

౨౧తి ఫర్వర్ది ఉదయం ౧౦ ౮ లగాయతు ౧౦ ౧౧ గంటలవరకు గవర్నమెంటు మిడిల్ స్కూలులో హెడ్ మాష్టరుగారు సభ చేయ ఏర్పాటుచేసిరి. తర్వాతను పండిత రాఘవేంద్రరావు బి ఏ., ఎల్ ఎల్. బి. మున్సిఫ్ గారు అధ్యక్షపీఠమునలంకరించిరి. పిమ్మట అధ్యక్షుల అంత్యోపన్యాసముతో సభముగింపబడె శ్రీ ప్రభువువారికిని వారి పుత్రపౌత్రాదులకును ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధికలిగి వారిసామ్రాజ్యము ఆచంద్రతారార్కముగనుండగలందులకు ఈశ్వరుని ప్రార్థించుచు జయజయధ్వనులతో సభముగింపబడెను.

క్షయ, ఉబ్బసం, దగ్గు

శ్వాస, ఆయాసం, దగ్గు, పిల్లికూతలు శ్లేష్మముపడుట ఆకలిలేకుండుట విరేచనము కట్టుట మొదలగు వానికి ఈ మందు వాడినచో 3 రోజులలో గుణముచూపకపోతే మీసొమ్ము మరల యిచ్చుటకు గ్యారంటు.

1 సీసా రు 10

డా. రత్నం గ్రౌండర్సు, మెడికలుహాలు ౨౫౩ మలక్ పేట, హైదరాబాదు

మూడువేలమూపాయిలు బూడిదలో

మహాశివరాత్రి రుద్రయాగము

[విలేఖరి]

నాగపేట, ౨౦-౫-౪౬

ఇచటికి ౧౯ ఫర్వర్ది ౧౩౪౬ ఫస్లీ శనివారము పెద్దపల్లి మరమును స్థాపించుటకు సర్వమత మహోత్సవం ప్రయాణ సాయిసంఘము ప్రముఖులకు శ్రీయుత మంత్రి ప్రగడ వేంకటేశ్వరరావు గారు విజయమొనర్చిరి. సాయంకాలము ౭ గంటలకు శ్రీశ్రీ నాథ గ్రంథనిలయమున సర్కారు ప్రముఖులు కొందరు సమావేశమైరి. అందు ప్రచారకులు గారు తామురచించిన కొరణములు వివరించి కొంతలో జరుగబోవు యజ్ఞమునకు సభ్యుల నాహ్వానించిరి. సాయంకాలమున ప్రధానులకు శ్రీ కొంపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు గ్రంథాలయమునకు తమ శిష్యులతో దయచేసియుండిరి. వీరు యిచటివారికి ప్రముఖుల ప్రోత్సహించి రుద్రయాగమును, మహాశివరాత్రి మహోత్సవము, సప్తాహయజ్ఞము వంటివి నాడంబరముల గావించుటకు నిమాసారు వారములనుండి కొఠారమును చేసి యిచట ను, చుట్టుపట్ల గ్రామముల యందును వేల రూప్యముల పోగుచేసియున్నారు. ప్రచారకులు ఈవిషయము తెలిసికొని శాస్త్రిగారినిమందలించిరి. వర్తకులకీలాటి వ్యర్థవ్యయములం జేయకుడని హితవాక్యములు సేవాహిత కార్యముల యందు ప్రోత్సహించిరి. శాస్త్రిగారికీవిషయములు వెగటుగా తోచినవి. "ఆర్యా! తాము చెప్పువిషయములు బ్రాహ్మణయేతరులవి. పురస్కారములు. ఇది కలికాలము వైదికధర్మ కార్యము వున్నదిగాని లుప్తమైపోయిరి (కీర్తిగ్రహశాస్త్రి)గారి వంటి విద్వాంసులు వ్యర్థవ్యయములకు విశ్వకోటిని పీడించక ధనమును విద్యాలయమునకు ఏదైనా గ్రంథాలయమునకు కల్పించి పునరుద్ధరించి నవజీవనము కల్పించి తమస్వజాతీయులు విద్యకొఱకు పాటుబడిన యెంతటి మహోపకారము గను. వారికీ వినాశకాలము మొదలంకొని ...

హూము జరుగును. ఇందుపప్పుధప్పళములు, పంచభక్షపరమాన్నములు, స్వర్ణకంకణ విరాజితులగు వైశ్యులకును ఫలహారములను నిరక్షరకుక్షులగు బ్రాహ్మణులకే యొసగబడును. ఇవిదక్షిణలు [సభ్యులకు వారికి బ్రాహ్మణులు పేదలకు దానధర్మములు]

"నాకు పేదలరక్షించెదను గానిందులకు దారి గాక పనిపస్తుల దానీయింపుడు వారు దారిద్ర్యమునందుండు యుతుడు మేదని పేమా?" ఇటీవలను పకలాంగులను అనాధులను వివిధ గా సత్కరించెదరో చూపించలేదా. యుద గాను వీరికి యిందు స్థానముగదా కనుక మేను.

ఏమికాలమహిమ. ఎంతటిపవిత్రమైన ఆశయములు మహోత్సాహముగ ప్రచరించబడవలసిన మహోత్సవ దేవాలయములుగ జరిపినట్టి వర్తకులను శాస్త్రిగారి బోధనల వలన వారు ఆవులు బుద్ధిమారిపోయినవి.

గ్రంథనిలయము కొందరు యువకులలో ప్రోత్సాహముచ ప్రవర్ధింపబడినదిగాని దానికి కొంత సాహాయ్యము ఏల యొకరికిగాను లకు చేతులు రావుకదా! ఇది పాపకార్యముగా బోలు. పరస్వతీ దేవాలయము సుద్ధరించుట, విజ్ఞానము నార్జించుట యిచటి వైశ్యులకు పరిపనుకదా! రుద్రయాగము వలన వీరికి సేవలము ధర్మమునకు దూరమౌటయే అందు కొంచెము కీర్తిమహా దానము ఎముగ నిగిలినవి. సర్వేశ్వరా! వీరికి హీన కార్యముల యందు సద్బుద్ధి సదాశయము లొసంగవా కదా! సప్తాహయజ్ఞము పాలంకారము మొదలగు వానిజేసి శాస్త్రిగారు ఏతన్మాత్రులతో పాటు పర్వేవరో తెలియదు. యాగమును వరకు శాస్త్రిగారి భోగముల అనుభవం లో ఎందుకా? రాబోవుకీవరాత్రి వరకు భక్తిని చేయుటనాచియుం దరగా మహామ్మము.

మా చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

నో: — చందానంబరు తమకు పంపుపత్రిక పైన వుండును.

గోలకొండపత్రిక

ధాత నామ సం॥ మాఘ శు॥ ౧౫

గురువారము

మోటారు బస్సుల సమ్మె

నగరమందు బాస్గీబస్సుల యొక్కయు, టాక్సీలయొక్కయు సమ్మె ప్రారంభమై యిరువదిరోజులు దాటిపోయినవి. ఈసమ్మె రజతోత్సవమునకు పూర్వమే ప్రారంభమైయుండినను, రజతోత్సవసమయమునగూడ జరుగుచు, ఉత్సవవైభవములను చూడవచ్చిన జనులకు ఈసమయమున ఎక్కువగా అవసరమైయుండు టాక్సీలుకూడ సమ్మెలో చేరియుండుటవలన, ప్రారంభములో జనుల దృష్టికిరాని సమ్మె యిప్పుడు ఎక్కువగా దృష్టికివచ్చినది. రైల్వేబస్సు శాఖవారు అవసరముగా కొన్ని బస్సులను రజతోత్సవ సమయమునకై నడిపించుచున్నను టాక్సీలవలన తీరుపనులను సర్కారిబస్సులు నెరవేర్చజాలవుగదా! కనుక సమ్మెనుగూర్చి నగరవాసులలో కొంతవరకైనను చలనమేర్పడినది. జనులు ఎక్కువగా చూచునది తమరాకపోకల సౌకర్యములే. ఆ సౌకర్యములలో లోపమేర్పడుటద్వారా సమ్మె జనులదృష్టికి రాగలిగినది.

ఈసమ్మె చరిత్రయొక్కమూలము, ప్రభుత్వమువారు క్రొత్త ప్రయాణసౌకర్యములవిషయమున నిర్ణయించుకొన్న విధానముయొక్క ప్రథమాచరణలోనే బస్సులయొక్కయు టాక్సీల యొక్కయు యజమానులకు తోచినకష్టములను గూర్చి హైదరాబాదు మోటారు యజమానుల సంఘమువారు ప్రభుత్వమువారితో ప్రారంభించిన సంప్రదింపులలో కానవచ్చును. మోటారులరిజిస్ట్రేషను ఫీజు హెచ్చుటయేగాక, మోటారుబండ్లశాసనములోని మరికొన్ని నిబంధనలును మోటారులయజమానులకు కష్టమనిపించినవి. ఎప్పుడు కొన్నిబాటలు భాస్గీమోటారుల ఉపయోగమునకై అనుమతించబడలేదో అప్పుడు మోటారులయజమానులకు మరికష్టము సంభవించెను. ఇన్ని బాటలలోనికి తమ బండ్లను పోనీయకుండుటవలన కష్టమని వారితోడివారి కష్టములను ప్రభుత్వమువారి దృష్టికి తెచ్చుటకై సమానముగ జనుప్పియుండిరి. వా రలతోను, ప్రభుత్వము వారితోను ఉత్తర ప్రత్యుత్తరములను జరిపినారు. కాని వారికోరికలు నెరవేరినట్లులేదు. సమ్మె సాగుచునేయున్నది.

ప్రభుత్వమువారు నిర్ణయించుకొనిన విధానములో ప్రజలకేమియు ఆక్షేపణ యుండజాలదు. రాష్ట్రమందంతటను ఒక క్రమపద్ధతిపై మంచివసతులుగల బస్సులనునడిపించుటయు, బండ్లపై పన్నులనువిధించి ఆవచ్చు ఆదాయముతో రోడ్లనుసరిగానుంచుటయు ప్రభుత్వమువారి ఉద్దేశ్యములు. ఎట్టినిబంధనగాని, లేక మోటార్లు, బస్సులు ఇష్టమువచ్చినట్లు నడచుచుండుటవలన అనేక సమయములందు ప్రజలకు రోడ్ల ప్రమాదమువలన నష్టము కలుగుటయేగాక, విపరీతమగు పోటీచే బస్సుల యజమానులకే నష్టము కలుగుటయు సుసాధ్యమే. కాబట్టి నిబంధనలఅవసరమును ఎవరును నిరాకరించజాలరు. కాని రైల్వేబస్సులు రాకముందు ఎంతోపెట్టుబడిపెట్టి బస్సులనునడిపించుచు, అనేకులు డ్రైవర్లు, క్లీనర్లుమున్నగువారలకు ఉద్యోగము కల్పించిన యజమానులకు ఒక్కసారిగ, ఈపనిలో లగించబడినచో వారలకేగాక, వారలబస్సులలో పనిచేయు డ్రైవర్లు, క్లీనర్లుమున్నగు వారలకును నిరుద్యోగము ప్రబలియున్న ఈరోజులలో జీవన మెంతోభారముగ నుండగలదు. రైల్వేబస్సుశాఖవారు ఈ డ్రైవర్లు మున్నగువారలను తమపనులలోనికి తీసికొందుమనుచున్నారు. అయితే ఈభాస్గీబస్సులలో పనిచేయువారలలో అనేకులు విద్యావిహీనులు గలరు; వారలకు ప్రభుత్వమువారి రైల్వేబస్సులలో నౌకరిదొరకునను నమ్మకములేదని వారలుభయపడుచున్నారు. ప్రభుత్వమువారు ౮-౫-౪౬ ఫ.నాడు జారీచేసిన ఒకకమ్యూనికులో "ఇవి (ఈక్రొత్త మోటారుబండ్లనిబంధనలు) ఇప్పుడు అమలు పరచబడవు. మార్పుకై ఇచ్చిన గడువు కాలములో [ఆ రేండ్లు] ఇప్పుడు టాక్సీయజమానులకు నిబంధనల అమలులోగల కష్టములనుగూర్చి సానుభూతితో ఆలోచించి, రాకపోకలసౌకర్యమును నేటి ప్రజావసరములకు తగినట్లు బాగుపరచుచు, ఆయజమానులు నిరుద్యోగములో పడకుండనుండుటకై సర్వవిధముల యత్నముచేయబడును" అని ఇచ్చినఅభయము ఆశకుఅవకాశమిచ్చినది: భాస్గీమోటారుబండ్లవారి వ్యక్తిగతమైన, ప్రజలరాకపోకల అవసరములకును, సామానుల రవాణాల అవసరములకునుఉండవలసినంత సౌకర్యములో ఏవిధమైనయితారుమారుగాని కలుగకుండ ప్రభుత్వమువారు ఏర్పాటుచేయవలసియుండును. ఇకను ముఖ్యముగా ఇప్పుడు వ్యాపారము చేయుచున్న భాస్గీబస్సులవార్లు జీవించువారలజీవనోపాధికి నష్టము రాకుండ క్రమక్రమముగ ప్రభుత్వమువారినూతనవిధానము నాచరణలో పెట్టుటకు ప్రభుత్వమువారు సంసిద్ధులైయున్నందుకు సంతోషించవలసియున్నది.

ఇక అవసరమైనదంతయు ఏమన, ప్రభుత్వమువారు ఇప్పుడు భాస్గీ మోటారులవల్ల జీవించువారల ప్రతినిధులతో పత్రములమూలమున గాక సమక్షములో వారలకష్టనష్టములు గూర్చి తెలిసికొనవలెనువారల కోరికను దీర్చుట ముఖ్యము. ౧౧-౨వ తేదినాడు వారల ప్రతినిధికి ఆదాయ, రక్షకశాఖ మంత్రియగు ... స్కరుగారు అట్టిఅవకాశ మొసగిరని వినుటకు సంతోషించుచున్నాము. ఈ సందర్భమున ప్రజాప్రతినిధుల న్యాయమైనఅభిప్రాయములనుకూడ కనుగొనుటకు అవకాశ మొసగబడినచో అది ప్రభుత్వమువారు అందరికిని సుఖకరమైన నిర్ణయమునకు వచ్చుటకు ఎక్కువ తోడ్పడగలదు.

గోలకొండ గ్రంథాలయం

మహర్షియును తత్సందేశమును

అనువాదకులు, శ్రీయుత దోమా వేంకటస్వామిగుప్త గారు. పుటలు. ౧౩౬. వెల తెలుపలేదు. దొరకుస్థలము, శ్రీనిరంజనానందస్వామి శ్రీరమణాశ్రమము, తిరువణ్ణామలై.

పాల్ బ్రంటన్ అను ఆంగ్లేయుడు ఇంగ్లీషులో (The Maharshee and his message) అను గ్రంథములోని కొన్ని అధ్యాయములక్కి గ్రంథము తెనుగుసేత. ఇంగ్లీషుగ్రంథాలు వాని విలువగలవనుటవలన అందరి యందుబాటులో నుండవు. మరియు మనదేశములో తెల్లవారుచెప్పినచే (విన్నన్న చెప్పినట్లు) వేదముగాన తెల్లవారు మెచ్చుకొన్నదేమంచిది. వారు అట్టిపో పితచేసెను. అరుణాచలవాసులై దక్షిణాంధ్రాష్ట్ర మంతటను మహర్షులని ప్రఖ్యాతిగాంచిన సాత్త్వికోత్తములగు శ్రీరమణమహర్షులకు ఆఖిలభారత విఖ్యాతపండితులైన మహాముని కావ్యకంఠ గణపతిశాస్త్రిగారే ముఖ్యశిష్యులై యుండిరనిన ఇక చెప్పవలసినదేమున్నది. ఇట్టి మహాత్ములనుగురించి బ్రంటన్ గారు నూతనముగా కనిపెట్టినదేమియు లేదు. అయితే పాశ్చాత్యులుగూడ అనగా లోకాయతులుగూడ — మహర్షులవారిచే — (ఆయహంకారము చేత ఇనుపముక్కవలె) — ఆకర్షింపబడి సాధనపథములో బడినారన్న మాటకు మనము గర్వింపదగియున్నది. ఇంకను శ్రీమహర్షులవారినిగురించి యెరుగనివారికి తెనుగుగ్రంథమును తెప్పించుకొని తెలిసికొందురుగాక.

ఈగ్రంథములో శ్రీమహర్షులవారి పటమును ముద్రించక పోవుటలోపమే.

శైలి గ్రాంధికము. తేటతెనుగునువాడవలెనుగుట చేత శ్రీమహర్షులవారిలీలలు, సంపూర్ణచరిత్ర, వారిబోధిల్యతరవిషయములు ఇందుకొనరావు. ఒక ప్రత్యేకభాగముగా ఆదికూడ వ్రాయించినముద్రించియుండిన ఇంకను బాగుండెడిది. ఉన్నంతలో గ్రంథమునకేమియు లోటులేదు. గ్రంథాంతమందు శ్రీమహర్షిగారి కొన్నిరచనలకు తెనుగుసేతయుగలదు.

ప్రభుత్వ శాఖాభివృద్ధి ప్రదర్శనము

మ ఘ.వ. ప్రభువుగారు ౨౭-ఫిబ్రవరి శుక్రవారం సాయంత్రము ౪ గంటలకు బాగెఅమాలో ప్రభుత్వశాఖాభివృద్ధి ప్రదర్శనమును తెరచెదరు.

అదినము సాయంకాలము ౫ గంటలనుండి ప్రజలకు ప్రదర్శనముచూచుటకు అనుమతియివ్వబడినది. ప్రదర్శనము రాత్రి ౧౦ గంటలవరకు ... ప్రదర్శనముయొక్క మొదటిరోజు బాగెఅమాలోనికి ఏవిధమైన బండ్లువచ్చుటకు వీలులేదు. ప్రదర్శనము మూడుభాగములుగాయుండును. [౧] రైల్వేఆవరణము, [౨] డేరా, (౩) కోఠీహాల్. ప్రదర్శనముయొక్క మొదటిరెండు రోజులలో ఒక్కొక్కతర్యాయమునకు ఒక్కొక్కభాగమునకు ౫.౦౦ మందికి ఉచితముగా ప్రవేశటిక్కెట్లుయిచ్చి లోనికిపోనిత్తురు. ప్రదర్శనదినములలో యీప్రదర్శనముమాత్రమేకాక మ్యూజియంగూడ తెరచియుంచబడును. మూడవదినమునుండి ప్రవేశటిక్కెట్లులేకనేవి అందరు ఎప్పుడైననుపోవునట్లు వీలుచేయబడును. ౨౭ ఫిబ్రవరినుండి ౧౨మార్చివరకు ప్రదర్శనకాలము సాయంత్రము ౪ గంటలనుండి రాత్రి ౯ గంటలవరకుమాత్రమే యుండును. రవ మార్చి తారీఖు పరదా స్త్రీలకు ప్రత్యేకవసతులు ఏర్పరచబడి వ్యాసులే నిషిద్ధవారు ... లోనికిపోనివ్వబడవు.


యీవ్యాసుటిక్కెట్లు వగరమునందలి ముఖ్యులయినవారికిమాత్రమే పంపబడును. యింతేగాక యీటిక్కెట్లు యితరులకు, కోర్టులలో విచారణలకొరకు నియమించబడిన ... వద్దనుండిగూడ దొరకును.

శ్రీయుత శాంతేకారియాగమనము

(విలేఖరి)

హైదరాబాదు; ౧౯—౨—౩౭:— నేడు ౧౯—౨—౩౭ పొద్దున రమారమి ౧౧ గంటలకు, కొంతకాలముక్రింద మద్రాసు పట్టణములో గవర్నరుగానున్న శ్రీయుత శాంతేగారు, వారిసతీమణియు సుల్తానుబజారులోని బాలికల ఉన్నతపాఠశాల దర్శింపవచ్చిరి. వారితోపాటు శ్రీయుత ఆర్.యస్. నాయకుగారు, వారిసతీమణి, శ్రీయుత కాశీనాథరావువైద్యగారు, శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారు మొదలగువారువచ్చిరి. ప్రార్థనానంతరమున ఆర్. యస్. నాయకుగారతిథులను బాలికలకెరిగించుచు హాంధ్రమున నుపన్యసించిరి. పిమ్మట శ్రీయుత శాంతేగారు హిందీలో నుపన్యసించుచు నిట్టివిద్యాలయముల యావశ్యకత ఎంతోనున్నదనియు మీబోటివిద్యార్థినులే దేశసేవచేయవలయువారనియు యీసంస్థ యింతకంతయు వంతసముగొల్పుచున్నదనియు జెప్పిరి. పిమ్మట వారిసతీమణి మరాఠీలో నుపన్యసించుచు నీసంస్థయందు తమకెక్కువ ప్రీతియున్నదనియు యీసంస్థకు కేంద్రమగు పూనావిశ్వవిద్యాలయము ప్రారంభమున తాను బోధకురాలిగానుండుటవలనకూడ తమకు నిండుప్రీతియనియు బాలికల మత్తమువిద్యనభ్యసించి దేశమునకు మేలొనరింపవలెనని యాశించిరి. ప్రయుత ప్రధానోపాధ్యాయులవారు పాఠశాలపక్షమున నతిథులకు కృతజ్ఞతజెలిపిరి.

స్త్రీల సభ



ర, తోత్సవ సందర్భమున, విద్యాశాఖ మంత్రిగారైన నవాబు మెహిదియార్జంగు బహద్దూరుగారి సతీమణి అధ్యక్షతమున ౧౯ వతేఫిబ్రవరి తేది శనివారము సాయంత్రము ౪గంటలకు కోఠీసమీపమునగల రాజా ప్రతాపగిర్జి బహద్దూరుగారి గృహమున దక్కను స్త్రీల సంఘసమావేశమ్ము జరుగును.

రజతోత్సవవిషయములు

౨౦ ఫర్వర్ది

ఈరోజు హైదరాబాదు పురపాలకసంఘపక్షమున నిజాంప్రభువుగారికి విందుజరుపు కార్యక్రమముండుటచేత ఈరోజు సా౹౹ ౭ గంటలకు ప్రభువుగారు దయచేసిరి. వారిని, కమీషనరగు నవాబు జైన్‌యార్జంగు బహద్దరుగారును, సంఘాధ్యక్షులగు నవాబు మెహిదియార్జంగు బహద్దరుగారును ఆహ్వానించిరి. గార్డుఆఫ్ ఆనర్సు యొక్క సలాము, మరియు దస్తకళలు ... గీతములు జరిగెను. తర్వాత నవాబు మెహిదియార్జంగు బహద్దరుగారు అభినందనపత్రము చదివిరి. అటుపిమ్మట ప్రభువుగారును, రాకుమారులును, మంత్రివర్గము, ప్రభుత్వోన్నతోద్యోగులును, వ్యాపారులును, స్థానికప్రముఖులును, సంస్థానికులును విందునందు నిమగ్నులైరి.

౨౧ ఫర్వర్ది

ఈరోజు రాత్రి హైదరాబాదు పట్టణమందన్ని ముఖ్యస్థలములందు విద్యుద్దీపాలంకారము ఎక్కువసంఖ్యలో చేయబడెను. కాని మధ్యకాలములో ౨౦ నిమిషములు దీపములు ఆరిపోయి ఒకవిధమైన ఆందోళనబయలుదేరెను. చివరకు ౭-౨౦ గంటలకుతిరిగి దీపములు వెలిగెను. ఈరోజు ప్రభుత్వపక్షమున నేగాక ప్రజలు కూడా చాలా చోట్లయందు దీపములు వెలిగించియుండిరి.

ఇదేరోజు రాత్రి చౌమహల్లాలో మొగలాయి దర్బారుజరిగెను. సరిగా ౧౦ గంటలకు ప్రభువుగారు చౌమహల్లాకు విజయముచేయగనే, యువరాజుగారును, చిన్నరాకుమారుడును, ప్రధానామాత్యులును ఆహ్వానించిరి. ప్రభువుగారు సింహాసనమలంకరించగనే నజరానాలు ఇచ్చుట మొదలిడి ౧౧-౩౦ గంటలకు ముగించిరి. తర్వాత ప్రభువుగారు గృహోన్ముఖులైరి.

రజతోత్సవములో ... విజయముచేసిన రాష్ట్రేతర అతిథులగు దత్యామహారాజుగారును, కపుర్థలయువరాజుగారును, ... యువరాజుగారు స్వస్థలములకు చేరుకొనిరి.

ఈరోజు సా౹౹ ౫ గంటలకు నవాబు ... బేగంబజారులో ౫౦౦౦ మంది పేదలకు రజతోత్సవసందర్భములో అన్నదానమొసగిరి.

౨౨ ఫర్వర్ది

ఈరోజు మైసూరు యువరాజాగారు మైసూరునకు వెళ్లిరి. ... ఈరోజునకు ... మహారాజాగారు ... నితెలియుచున్నది.

ఈరోజు మలక్‌పేట్ రేసుకోర్సు పోలోగ్రౌండునందు సోల్జర్సు ... కార్యక్రమముండియుండుటచే ఈరోజు ఉదయం ౯ గంటలకు ప్రభువుగారు గ్రౌండునకు విజయముచేసిరి. ... నవాబు మెహిదియార్జంగు బహద్దరుగారు ఆహ్వానించిరి. ప్రభువుగారు ... సోల్జర్సు ... సోల్జర్సువారిచే ... తర్వాత ౯-౩౦ గంటలకు గృహోన్ముఖులైరి. ఇందు రాకుమారులు, మంత్రులు, రాజసోదరులు మొదలగువారు పాల్గొనిరి.

మలక్‌పేటలో బ్రహ్మసింహ భజనమండలి స్థాపన

(విలేఖరి)

మలకపేట, ౧౬-౨-౩౭

౧౯౩౭ ఫిబ్రవరి ౧౫ సోమవారము మలక్‌పేటలో ... సమావేశము జరిపి ... భజనమండలి స్థాపించిరి. ఇదేసందర్భమున ... కార్యనిర్వాహకవర్గముకూడా ఎన్నుకొనబడెను. అపైన శ్రీ శ్రీ శ్రీ నిజాం ప్రభువుగారికి దీవనలిచ్చి, సభాసభ్యులకు కృతజ్ఞత తెల్పి సమావేశము ముగించిరి.

హైదరాబాదులో పేరుగల వీధులు

ఈ దిగువనగల వీధులు పేరుగలవిగా భావించబడినవి:-

౧ ... ౨ ... ౩ ... ౪ ... ౫ లోయర్ ట్యాంక్ బండ్, ౬ ... ౭ ... ౮ అంబర్‌పేట, ౯ బేగంబజారు ... ౧౦ ... ౧౧ ... ౧౨ ... ౧౩ ... ౧౪ ... ౧౫ అందరోన్ ..., ౧౬ అందరోన్ దూద్‌బౌలి, ౧౭ ... ౧౮ అందరోన్ యాకుత్‌పూర, ౧౯ రాజదార్ ..., ౨౦ ... ౨౧ హరిబౌలి, ౨౨ ... ౨౩ ... ౨౪ ... ౨౫ ... ౨౬ అందరోన్ ..., ౨౭ ... ౨౮ ... ౨౯ ..., ౩౦ ..., ౩౧ ..., ౩౨ ..., ౩౩ ..., ౩౪ ..., ౩౫ ..., ౩౬ ..., ౩౭ ..., ౩౮ ..., ౪౦ ... యాకుత్‌పూర, ౪౧ ..., ౪౨ అందరోన్ ..., ౪౩ ..., ౪౪ ..., ౪౫ ..., ౪౬ ..., ౪౭ ..., ౪౮ సుల్తాన్‌సింగుబౌలి, ౪౯ ..., ౫౦ మలక్‌పూర్, ౫౧ లింగంపల్లి, ౫౨ మైలర్‌దేవుపల్లి.

అమ్మకము

వరంగల్లుజిల్లా హన్మకొండలోనున్న ... [జిల్లా పోలీసు మొహతెమీం] గారిది పెద్ద మసీదుకడ సూబేదారి మొహల్లాలో రెండు (సఫాయి)ఇండ్లను, ఇదేమొహల్లాలో చిన్నమసీదు వద్ద ౧౩ ఇండ్లు, ... మడిగెలును, ౧౩౪౬ ఫసలీ ఫర్వర్ది ... వ తేది [౧౯౩౭ ...] మంగళ వారము [ఉదయము ౧౦ గంటలకు ...] ... బడును. ... నచ్చినవారికి ... చే కొనువారికి ... మును. ... భము. ... కొంచ...

ప్లేగు

ఈయా తేదీల అక్షరాల్ల ... ప్లేగు తగిలిన వారలయొక్కయు, మరణించినవారలయొక్కయు సంఖ్యలిట్లున్నవి: ... ప్లేగు తగిలినవారు ... మరణించినవారు ... తగిలినవారు ... మరణించినవారు ... మొత్తముతగిలిన వారు ... మరణించినవారు ...

మనోహర టాకీసులో

ధ్రువ, అనసూయ

సికింద్రాబాదులోని సుప్రసిద్ధమైన మనోహర టాకీసులో ఈవారము ధ్రువ, అనసూయ అను రెండు చిత్రములు ప్రదర్శింపబడుచున్నవి. ఈరెండును చాల ఉత్తమములుగానున్నవి. ధ్రువపాత్రధారియైన బాలుడు ... అత్యుత్తమముగా ప్రకటించినాడు. ... అభినయముచేసెను, సంగీతమునందు ... టాకీలోని పాత్రధారులకును తీసిపోనివారు. అనసూయలో పాత్రధారు లందరును ... బాలికలును అయినను ... మాత్రము ను తీసిపోనివారైయున్నారు. ఈరెండు టాకీలు ఒకేమారు ప్రదర్శించుచున్నారు. ధ్రువ అనసూయలలో కథలను పౌరాణికకథలను అమోఘముగా ప్రదర్శించియున్నారు. వాంఛి ప్రకృతి దృశ్యములును, సంగీతము, ... లు, ... మున్నగువని చాలప్రము ఖముగా మనోహరముగా నుండునట్లు ప్రదర్శించియున్నారు. మొత్తముపై ... ఈ రెండు ... ప్రశంసింపదగినవై యున్నవి.

ముష వ నైజాం స్టేటు రైల్వే

నోటీసు

ట్రూగాపొయ్యేబండ్లలో సీట్లు, మరియు పడకలు ప్రత్యేకించుకొనుటకు రుసుము

1 మార్చి 1937 నుండి, ట్రూగాపొయ్యేబండ్లలో 1, 2 తరగతులలో సీట్లు, మరియు పడకలు తమకొరకై ప్రత్యేకించుకొనుటకు ఒక్కొక్కసీటుకు లేక పడకకు బి. జి. 0-8-0 ఖరీదుగల టిక్కెట్లు సికింద్రాబాదు, హైద్రాబాదు బి. జి. మరియు బేగంపేట స్టేషనులలో యివ్వబడును. ప్రత్యేకటిక్కెట్లలో, పార్టీయొక్క పేరున్ను, స్టేషనుకు పేనెంబరుగైలులో ఏతేదిన వెళ్ళునది వివరించబడి యుండును. కనుక దానిప్రకారము వారువచ్చి ఆప్రత్యేకస్థలములను ఆక్రమించు కొనవచ్చును.

అదేమాదిరిగా 3 వతరగతి ట్రూగాపొయ్యే రైలులోగూడ సీట్లుప్రత్యేకించు కొనుటకు బి. జి. 0-2-0 రుసుము యివ్వవలయును. ఆపెట్టెలో సీట్లుప్రత్యేకము గావుంచబడవుకాని, ప్రత్యేకటిక్కెట్లున్నవారికి ముఖ్యముగా స్థలమునొసగబడి, ప్రత్యేకటిక్కెట్లులేనివారికి తరువాత స్థలమున్నయెడల యివ్వబడును.

ప్రత్యేకటిక్కెట్లకొరకై యిచ్చినరుసుము యెట్టిపరిస్థితులలోగూడ వాపసుయివ్వబడదు. సకాలమునకు ఆటిక్కెట్లనుపయోగపరచుకోలేనివారు మరల స్థలములను ప్రత్యేకించుకొనవలయునన్న మరల రుసుముయివ్వవలయును.

... సీట్లు ప్రత్యేకించుకొనుటకు సికింద్రాబాదు వగైరా స్టేషనులలో ప్రత్యేకరుసుము లేకనే ప్రత్యేకించబడును.

ప్రత్యేకపెట్టెలలో ప్రత్యేకసీట్లు కావలయునన్న గ్యారంటీలేదు. ఈప్రత్యేకటిక్కెట్లు ఉదయం 8 గంటలనుండి 12 గంటలవరకున్ను సాయంత్రము 2 గంటలుమొదలుకొని రాత్రి ... గంటలవరకుమాత్రమే దొరకును.

సికింద్రాబాదు 19-2-1937

ఏజంట్

ఆఫీసు ... సూపరింటెండెంటు

నోటు:— ఈపత్రిక 11వ సంచికలో ప్రకటింపబడిన ... 12-6-37 తారీఖునుండి 19-8-37 వరకు ... గంటలవ్రులకు టిక్కెట్లుయివ్వబడును. ప్రయాణము 16 మార్చి 1937 రాత్రి 2 గంటలవరకు ముగించవలయును.

ఉద్యోగ విషయములు

[illegible]

వైశ్య స్త్రీ పునర్వివాహము

[illegible]

సంకీర్తన శాసనము

[illegible]

పంచాంగసంస్కరణ

[illegible] (Rationa Calender Association) [illegible] (Year-Day) [illegible]

ఇష్టాగోష్ఠి

—అంగీరసుడు

ధాతసం. మార్గశిర బహుళ ఏకాదశినాడు తూర్పుగోదావరిజిల్లా ముంగండ అగ్రహారములో మాయింటికిన్ని మంథెన ఘనాపాఠీలు దయచేసిరి. మా తరములో మాకు పోయినవన్నీ, మాది సంప్రదాయ పురుషాంతరములను ... పదకోశము, వేదము, శాస్త్రము, జ్యోతిష్యము మా వంశవిద్యలు. ... ఘనాపాఠీల వైదికస్వరముతో ఒకపనసను వదలిరి. ... మంథెన (కరీంనగరు జిల్లా) వారు మా గ్రామాలనులో మున్నను ... తెలంగాణ ఆంధ్రుల వేదస్వరము ... ఆంధ్రదేశ బ్రాహ్మణుల వేదస్వరమునకు ... "ఆంధ్రత్వే ... " ఆయెను—

* * * *

మన నాయకులలో ఆంధ్రజాతీయాభిమాన (Andhra feeling) ... [illegible]

[illegible] ఆంధ్రదేశ పరిషత్ ... [Ct.—Hyderabad] ... [C. P.] ...

* * *

"మతమార్పు" ...

[illegible]

(Reaction) ...

(Attachment) ...

* * *

[illegible]

ని. ఘ. వ. నైజాం స్టేటు రెల్వే

ఈస్టర్ సెలవుల తగ్గింపు రిటరన్ టిక్కెట్లు—1937

19 ... మార్చి 1937 ... లోకల్, ... 1, 2 తరగతుల ... 1, ... [illegible]

1 వ తరగతి	...	[illegible]
2 వ తరగతి	,,	[illegible]
3 వ తరగతి	,,	3-3-0

ఈ టిక్కెట్లు ... 1937 ... [illegible] అమలులో యుండును.

ఇంకా ఇతర వివరములు ... యగలవు.

చీఫ్ కమర్షియల్ మేనేజరు ఆఫీసు
సికిం(ద్రాబాదు 11-2-37

చీఫ్ క..

The best medium
for
reaching 70 million
Andhras.
.. the State
Advertise in Golconda
Patrika

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN
The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper
of H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు
నిజాంరాష్ట్రము ఎనిమిది
జిల్లాలలోని ఆంధ్రులలో
మీ వర్తకాభివృద్ధికి
సాధనము! గోలకొండ
పత్రికలో ప్రకటనము

Vol. 11. | Thursday 25—2—1937 | No. 79

స్త్రీలకు ఆస్తియందు ఏర్పడిన క్రొత్తహక్కులు

యం. సర్వారావు నాయుడు గారు
బి. ఏ., ఎల్ ఎల్. బి. అడ్వొకేటు

హిందూదేశములో వేరువేరు మతస్థులకు ఆస్తులవిషయమై వేరు,వేరు, శాస్త్రములు వర్తించుచున్నవి. హిందువులకు, మహమ్మదీయులకు, క్రైస్తవులకు, వారి.వారి న్యాయశాస్త్రములున్నవి. ఆయాశాస్త్రములనుబట్టి, వారిలో పురుషులకు స్త్రీలకు, ఆస్తులయందు హక్కులు ఏర్పడుచున్నవి. మన హిందువులలో ఆనాటినుండి వెధవరాలుకు తనభర్త యెంత స్థితిపరుడైననుసరే, తనకు సంతానం లేకపోయిననుసరే, భర్తకు సోదరులులేకపోయిననుసరే. తనభర్త ఆస్తియందు, ఆమెకుసంపూర్ణహక్కు కలుగుటలేదు. అయితే తనభర్తఆస్తులనుండి వచ్చుఆదాయమును మాత్రము తనయిష్టానుసారముగా వినియోగించుకొనవచ్చును. యీకారణముచే వెధవరాలుకుతనభర్తఆస్తియందులిమిటెడ్ హక్కు(Limited Estate)ను మాత్రం కలిగియున్నదని అనబడుచున్నది.

మతమునకును. ఆస్తులయందుగల హక్కులకును, ఎటువంటిసంబంధమున్నూలేదు. విస్తృతముగా విచారించిన ఒకకుటుంబములో జన్మించినవారికి యందరికిని, పురుషులయిననేమి, స్త్రీలయిననేమి సరిసమానమైన హక్కులుండవలయును. ఏకారణమువలనో, యిట్లుగాక మనహిందువులలో, పురుషులకు స్త్రీలకు సమానమైనహక్కులు లేవు. [illegible] శాస్త్రములలో అటువంటిహక్కులు పూర్వమునుండి లేవనియు, అందువలననే తరాలనుండివచ్చుచున్న యీఆచారములనుమానినచో క్రొత్తవాటిని అలవరచుకొనవలసివచ్చునని [illegible] ... [illegible]

విద్యావిహీనులసంఖ్య యింకను హెచ్చుగానున్నను ముందటివలెగాక, పురుషులలోను, స్త్రీలలోను విద్యావంతుల సంఖ్య దినదినాభివృద్ధి చెందుచున్నది. యిప్పుడు యీవిషయములో జరుగుచున్న, అభివృద్ధియిదేరీతిని కొలదివత్సరములుజరిగిన, మనదేశములో విద్యావిహీనత చాలవరకుతగ్గవచ్చునని మనము యూహింపవచ్చును: స్త్రీలు యిప్పుడు వారిహక్కులనుగుర్తించి, మహిళాసభలలో"లా"ప్రకారం కొమారునికిని, కొమార్తెకును సరిసమానమైనహక్కును వుండవలెనని, తీర్మానించి తద్విషయమై, తగుప్రయత్నములు సలుపుచుండుట, ఎల్లరకును,తెల్లంబే.

యీవిషయమునుగురించి, బొంబాయినగరవాసుడును. సుప్రసిద్ధశాస్త్రజ్ఞుడునూ యగుడాక్టరు దేశ్ముఖుగారు శాసనసభలోహిందూ"లా" ప్రకారం హిందూస్త్రీల హక్కులను, మార్పుచేయునిమిత్తం, యొక బిల్లును చిన్నచట్టమును ప్రవేశపెట్టెను. మొదటడాక్టరు దేశ్ముఖుగారు హిందూ"లా"లో మార్పుచేయబోయినది ఏమనగా,హిందువులలో కొమార్తెయు కొమారునితోసమానమైన హక్కుయుండుట న్యాయమనితలచి అవిధముగామనకు వర్తించుచున్న హిందూ"లా"లో,మార్పునొందజేయవలెనన్న అభిప్రాయమును కలిగియుండెను. హిందువులలో విశాలహృదయులగువారికి తప్ప, తక్కిన వారికి యీమార్పుయిష్టముగా కనపడదు: తుదకు డాక్టరుదేశ్ముఖుగారు వారియుద్దేశమును పరిపూర్ణముగా నెరవేర్చుకొనకపోయిననూ,చాలవరకు [illegible] యత్నించిరని చెప్పవచ్చును. సనాతనులకు యీచట్టము విరుద్ధముగా యున్న [illegible] యుండియూ గవర్నమెంటువారు [illegible] ... [illegible]

యొక దిగ్విజయసూచకమని చెప్పవచ్చును. ప్రస్తుత బిల్లువలన వెధవరాలుకుగల్గినలాభం, బిల్లునకు పూర్వం ఆమెకు ఆస్తియందుండిన హక్కులను పేర్కొనినగాని, జనసామాన్యమునకు సరిగా బోధపడనేరదు గాన ముఖ్యమయినవాటిని మాత్రం పేర్కొనుచున్నాను.

[౧] వెధవరాలుకు తనభర్తకు కలిగియున్న స్థిరాస్తులయందు సంపూర్ణహక్కులేదు,అయితే తనజీవితకాలంలో ఆస్తియందు రాబడు ఆదాయమును స్వేచ్ఛగా అనుభవింపవచ్చును.పదవాస్తిని, అమ్ముటకుగాని, తనఖా పెట్టుటకుగాని, దానపూర్వకంగా యిచ్చుటకుగాని ఏవిధముగానయిననూ యితర్లపేర ట్రాన్సుఫరు చేయుటకుగాని వీలుఏమాత్రంలేదు.

[౨]"లా"ప్రకారం అత్యవసరమని తోచినపుడుగాని లేక ఆస్తిని అభివృద్ధిపర్చుటకుగాని, లేక తనతదనంతరం రాబోవువారసుల అనుమతితోగాని, ఆస్తిని పైన చెప్పబడినరీత్యా. వినియోగించుకొనవచ్చును. యిదియునుగాక కొంతమట్టుకు మతకృత్యములు యొనరించుటకుగాని, యాత్రలకగయిరాలు సల్పుటకుగాని,ఆస్తిని వినియోగించుకొనవచ్చును.

[౩] ఆస్తికలవారెందియున్న అయినకారణమున ఆపెదానిని నిర్వహింపచేయుటకు హక్కుపొందియున్నది. ఆస్తికిమాత్రం ఎటువంటి హానిని కలుగచేయకూడదు.

[౪] ఆమెతన భర్తహక్కులను,భర్త స్థిరాస్తులనుండి రాబడుఆదాయమును, అప్పులను తీర్చుటకు వ్యయపర్చవలసిన అవసరం ఎంతమాత్రంలేదు. పై చెప్పబడిన హంశములన్నియూ నూ వెధవరాలువిషయమై స్థిరాస్తికిమాత్రంచెందునవని గమనింపవలయును.

క్రొత్త "లా"ప్రకారము వెధవరాలువకు పూర్వమువలెగాక, తనవాటాక్రిందను, విభాగము పొందినతర్వాత, వచ్చుయాస్తిపై ఆమెకు సర్వాధికారముకలిగియున్నది. తన యిష్టానుసారముగా తనయాస్తిని వినియోగించుకొనవచ్చును.

యింతటితోతృప్తిచెందక స్త్రీలుతమకును, పురుషులకును సమానమగుహక్కుల నేర్పరచుటకు తాముగూడను,సకలప్రయత్నములు సలుపవలయును. దేశాభివృద్ధికొరకు హిందూసంఘాభివృద్ధికొరకును, మనదేశములో పాటుపడువారు కొందరు [illegible] స్త్రీలు యీయారకుండక తమతమసంఘములద్వారా వారిహక్కులను స్థిరపర్చుకొనవలసినది. మన దేశ స్త్రీలస్థితిని వృద్ధిపర్చినగాని మనము స్వాతంత్ర్యయంపొందుటకు మనకుఎట్టి అర్హతయునూలేదు.

...and Published by G. Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K. . Balakrishna Reddy.